ఇంద్రకీలాద్రిపై సింహాల ప్రతిష్ఠకు ఏర్పాట్లు

- పాత మెట్ల మార్గంలోని చిన్న రాజగోపురం వద్ద పాలరాతి సింహాల ఏర్పాటు..
- ముందుకు వచ్చిన దాత ..
- పరిశీలించిన చైర్మన్ రాధాకృష్ణ..

ఇంద్రకీలాద్రి (ఆంధ్రప్రభ): విజయవాడ లోని ఇంద్రకీలాద్రిపై వెలిసిన శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యం, ఆలయ వైభవాన్ని మరింత పెంపొందించే దిశగా పాత మెట్లు మార్గంలో కొత్త పాలరాతి సింహాల ప్రతిష్ఠకు చర్యలు ప్రారంభమయ్యాయి. మెట్ల మార్గం ద్వారా పైకి చేరుకున్న తరువాత అమ్మవారి చిన్న రాజగోపురం వద్ద ప్రస్తుతం ఉన్న సిమెంట్ సింహాల స్థానంలో పాలరాతితో శిల్పకళాత్మకంగా రూపొందించిన సింహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన వేగుంట మధుసూదన్ రావు ముందుకు వచ్చి సుమారు రూ.7 లక్షల వ్యయంతో సింహాల ప్రతిమలను తయారు చేయించేందుకు సహకారం అందిస్తున్నారు. సింహాల తయారీకి సంబంధించి జైపూర్‌కు చెందిన రాధా రాణి మూర్తి ఆర్ట్ కంపెనీ ప్రతినిధులు మంగళవారం దేవస్థానాన్ని సందర్శించారు. వారు కార్యనిర్వహణాధికారి శ్రీనా నాయక్, దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ప్రధాన అర్చకుడు ఎల్.దుర్గాప్రసాద్‌లను కలిసి సింహాల రూపకల్పనపై చర్చించారు. పాలరాతితో అత్యంత ఆకర్షణీయంగా తయారు చేయనున్న ఈ సింహాల ప్రతిమలను వీలైనంత త్వరగా పూర్తి చేసి విజయవాడకు తీసుకురావడానికి చర్యలు చేపడతామని తయారీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సింహాల ప్రతిష్ఠతో పాత మెట్లు మార్గం వద్ద ఆలయ ఆధ్యాత్మికవైభవం మరింత పెరుగుతుందని దేవస్థానం వర్గాలు పేర్కొన్నాయి.

నేడు విద్యుత్ కు అంతరాయం

పాయకాపురం,మార్చి10(ఆంధ్ర ప్రభ): విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో 11కెవితోట వారి ఫీడర్ మరమ్మతులు నిమిత్తం బుధ వారం ఉదయం 08గంటల నుండి 11గంటల వరకు 11కేవి తోట వారి స్ట్రీట్ ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం తోట వారి స్ట్రీట్ , వైస్సార్ రోడ్ , రోడ్ , సిద్ధార్థ స్ట్రీట్, సాగి హనుమ మంత్ రావు ర స్ట్రీట్, వినాయక కాలనీ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విజయవాడ కార్యనిర్వాహక ఇంజనీరువిద్యుత్ శాఖ కె.ఏడు కొండల రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ఇలాహాబాద్ ALLAHABAD

ఇండియన్ బ్యాంక్, NHS పటమట బ్రాంచి
నిర్మల హైస్కూల్ బళ్లింగ్, నిర్మల కాన్వెంట్ రోడ్డు, బెంజ్ సర్కిల్ దగ్గర, పటమట, విజయవాడ-520010, ఫోన్: 0866-2470296

APPENDIX-IV-A"[See provison to rule 6(2), 8(6) & 8(9)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 8(9) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత(లు): శ్రీ కట్టా కిరణ్, తండ్రి: ఆదాము, డి.నెం.20-18, అంబేద్కర్ నగర్, గొల్లపూడి, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521225 & డి.నెం.77-04-13/32, శాంతి నగర్, పాయకాపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015 ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, NHS పటమట బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము **రి.09.03.2026 తేదీనాటికి రూ.27,73,430/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల డెబ్బై మూడు వేల నాలుగు వందల ముప్పై రూపాయలు) మరియు 10-03-2026 తేదీనుండి జమకూడు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు** వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) NHS పటమట బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని **భౌతికంగా / నిర్మాణాత్మకముగా / లాంఛనముగా (ఏది వర్తిస్తే అది) స్వాధీనం చేసుకున్నారు** మరియు సదరు ఆస్తిని **రి.15.04.2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా"** పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని శ్రీ కట్టా కిరణ్ తెలియజేయడమైనది.

ఇ-వేలం విధానం ద్వారా విక్రయించదానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి యొక్క వివరములు

విజయవాడ సబ్-రిజిస్ట్రార్ యొక్క ఫైల్, ఆంధ్రప్రదేశ్, యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పాయకాపురం, సబీవ డోర్ నెం.77-149-21, ఆర్ఇ నెం.26/2 నందు 65.00 చ॥గ॥ లేదా 54.34 చ॥మీ॥ విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.LIG-II-325 పార్ట్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవిలేవు
రిజర్వుధర	**రూ. 28.00 లక్షలు**
బయానా మొత్తం	**రూ. 2.80 లక్షలు**
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేదీ: 15.04.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB7413562734

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, ఈ-మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన సృష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

తేది: 09.03.2026, ప్రదేశం: పటమట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

జాతీయ ప్రయోజనాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి

- భారత్,అమెరికా ఒప్పందంపై ప్రభుత్వం పారదర్శకంగా వివరణ ఇవ్వాలి
- వ్యక్తిగత విమర్శలు కాకుండా దేశ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి
- కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ ఇన్చార్జి వల్లూరు భార్గవ్

విలేకరులతో మాట్లాడుతున్నా భార్గవ్

విజయవాడ మార్చి 10 (ఆంధ్రప్రభ): ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త తలు పెరుగుతున్న ఈ సమయంలో భారత్, అమెరికా ఒప్పందం దేశ వ్యూహాత్మక ప్రయోజనాలపై కీలక ప్రభావం చూపే అవకాశం ఉన్నందున పార్లమెంట్‌లో ఈ అంశంపై సార్థకమైన చర్చ జరగాలని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జి వల్లూరు భార్గవ్ పేర్కొన్నారు. విజయవాడలో మంగళవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రధాన దేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని, అలాంటి నిర్ణయాల విషయంలో ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించి స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో జరిగే చర్చలు విషయపరంగా స్పష్టంగా, బాధ్యతాయు తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతిపక్ష నాయ కుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం లేదా రాజకీయ దృష్టి మళ్లించే వ్యాఖ్యలు చేయడం వల్ల దేశ ప్రజలకు అసలు విషయాలపై అవగాహన కలగదని అన్నారు. పార్లమెంట్‌లో కొత్తగా ప్రవేశిస్తున్న యువ ఎంపీలకు చర్చల నాణ్యతను పెంచే బాధ్యత ఉందని వల్లూరు భార్గవ్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తూ స్పష్టత కోరడం, దేశ సార్వభౌమత్వం మరియు దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడే విధంగా వ్యవహరించడం వారి కర్తవ్యమని పేర్కొన్నారు. దేశానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై పార్లమెంట్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బాధ్యత వహించేలా చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ముఖ్యమని, జాతీయ ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీకి తావు ఉండకూడదని వల్లూరు భార్గవ్ స్పష్టం చేశారు.

సాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

ఎ.కొండూరు మార్చి 10 (ఆంధ్రప్రభ): ఎ.కొండూరు మండ లంలోని చీమలపాడు పెద్ద చెరువు నుండి రామచం ద్రాపురం మామిళ్ల చెరువుకు తక్షణమే సాగునీరు అందేలా చర్యలు తీసు కోవాలని రామచంద్రాపురం గ్రామ రైతులు, నీటి సంఘం ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రామచంద్రాపు రం నీటి సంఘం అధ్యక్షులు గాదే జమలారెడ్డి నేతృత్వంలో రైతులు కలెక్టర్‌ను కలిసి ప్రస్తుత పరిస్థితిని వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీమలపాడు పెద్ద చెరువులో తగినంత నీరు ఉన్నప్పటికీ రామచంద్రాపురం మామిళ్ల చెరువుకు నీరు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంట లు నీటి కొరతతో ఎండిపోతున్నాయని, వెంటనే నీటిని విడుదల చేయకపోతే రైతులకు భారీ నష్టం సంభవించే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు.ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, రైతుల సమస్యను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.చీమలపాడు పెద్ద చెరువు నుం డి రామచంద్రాపురం మామిళ్ల చెరువుకు తక్షణమే సాగునీరు చేరేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నీటి సంఘం ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞ తలు తెలియజేశారు.రైతుల సమస్యను త్వరగా పరిష్కరించి సాగునీరు అందించాలని వారు కోరారు.

జిల్లా కలెక్టరుతో మాట్లాడుతున్న రైతులు

పంట నమోదు వివరాలు సరి చూసుకోండి

- ఇన్చార్జి ఏ డీ ఏ పద్మ

తిరువూరు,మార్చి 10(ఆంధ్రప్రభ): బీ సీజన్‌కు సంబంధించి ఈ - క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు చేసుకు న్న పంటల వివరాలను రైతులు ముసాయిదా జాబితాలో సరిచూసుకోవాలని తిరువూరు ఇన్చార్జి ఏ డి ఏ పి పద్మ కోరారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం ఈ- పంట నమోదు ముసాయిదా జాబితా వివరాలను వెల్లడించారు.

ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రబీ సీజనులో ఈ -పంట నమోదు చేసిన ముసాయిదా జాబితాలు ఈ నెల 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రద ర్శించడం దిగిందన్నారు. రైతుల అభ్యంతరాలను పరిగ ణనలోకి తీసుకొని సరిచేసిన తుది జాబితా మార్చి 15న ఆర్బీకేల వద్ద ప్రదర్శిస్తామని, ఈ-పంట నమోదు చేయించుకున్న రైతులందరూ ఈ నెల 15వ తేదీ లోపు తప్పనిసరిగా ఈ - కేవైసీ చేయించుకోవాలని కోరారు.

వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఏడీఏ పద్మ

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు. డి.నెం. 54-15-4జి, క్రింది అంతస్తు. లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జు చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 30.03.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 30.03.2026, మ॥ 2.00 గం.ల నుంది సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 30.03.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌జి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 30.03.2026, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

వ. నెం	ఋణగ్రహీత/హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	పటమట బ్రాంచ్ శ్రీ వడ్డి జ్యోతి మరియు శ్రీ వడ్డి రాజా రమేష్ చంద్ర తేది 06.03.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 40,70,142.35/- + వడ్డీ + ఇతర ఖర్చులు	ఐటమ్-I: కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు గ్రామపంచాయతీ ఏరియా, కానూరు గ్రామము, డి.నెం. 20-247, ఆర్.ఎస్. నెం. 15/1ఎ నందు 194.25 చ॥గ॥ లేదా 162.41 చ॥మీ॥ విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు ఉమ్మడి 30.0 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ వాటా స్థలము. హద్దులు డీడ్ ప్రకారం. ఐటమ్-II: "శ్రీ శ్రీనివాస రెసిడెన్సీ" లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 720.0 చ॥అ॥ ఫ్లింత్ ఏరియా, 180.0 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 70.0 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియాతో అసంపూర్తిగా నిర్మించిన (ఇప్పుడు పూర్తయింది) ఫ్లాట్ నెం.జిఎఫ్-1. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 22.75,000/-	రూ. 2.27,500/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 10.03.2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను లిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695.

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.

బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌జి అలయన్స్,(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 07.03.2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్